ఆంధ్రజ్యోతి
చిక్కడపల్లి జోన్
మంగళవారం, 14 మే 2013.

'జ్యోతిష్య రంగానికి పద్మజ చేస్తున్న సేవలు అమూల్యం'

అంబర్‌పేట: జంట నగరాలలో జ్యోతిష్య రంగానికి ఈడ్పుగంటి పద్మజరాణి చేస్తున్న సేవలు అమూల్యమైనవని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఏజీఎం) త్రినాథరావు అన్నారు. సోమవారం బాగ్‌అంబర్‌పేట సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో జరిగిన పద్మముఖి జ్యోతిర్వాస్తు నిలయం ఆరవ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మజరాణిని సత్కరించారు.

పద్మజా రాణిని సత్కరిస్తున్న త్రినాథరావు తదితరులు..

సమ్మర్ క్యాంప్‌లను యువత

సద్వినియోగం చేసుకోవాలి: కల్పన

చిన్నారులకు క్రీడాసామగ్రిని పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కల్పన

రాంనగర్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాలను యువతీ యువకులు, చిన్నారులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆర్.కల్పన యాదవ్ సూచించారు. రాంనగర్ డివిజన్‌లోని సెయింట్ పాయిస్ హై స్కూల్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల సందర్భంగా పిల్లల కోసం జీహెచ్‌ఎంసీ చేపట్టిన వేసవి శిబిరంలో వాలీబాల్, కరాటే, షటిల్, ఆర్చరి, క్యారమ్స్ వంటి క్రీడాల్లో శిక్షణ ఇస్తుందని వీటిని యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు.

క్రీడల పట్ల ఆసక్తి ఉన్న పిల్లల్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆమె సూచించారు. సెయింట్ పాయిస్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణ శిబిరంలో ఎంతో మంది వాలీబాల్ క్రీడాకారులు తయారైనారని ఆమె పేర్కొన్నారు. కోచ్‌లు సక్రమంగా శిక్షణ ఇస్తూ పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ఆమె సూచించారు. అనంతరం క్రీడా సామగ్రిని ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు.. సమస్యలకు పరిష్కారమెన్నడో..

ఇందిరాపార్క్ వద్ద దీక్షలు చేస్తున్న హెల్త్ ఉద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు, టూరిజం కాంట్రాక్ట్ సిబ్బంది..

కవాడిగూడ: తొలగించిన హెల్త్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకునేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని హెల్త్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. రమణారెడ్డి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో గత పదిసంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగాల నుంచి తొలగించబడిన 1781 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కువద్ద చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారానికి 306రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు రమణారెడ్డి, కిరణ్ మాట్లాడుతూ 306 రోజులుగా న్యాయ పోరాటం చేస్తున్నా ప్రభుత్వం సమస్యను ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదన్నారు. దీక్షల్లో జి.జయకుమార్, పాండులతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

28వ రోజులో డీఎస్సీ-2012అభ్యర్థుల దీక్షలు

డీఎస్సీ - 2012 మొదటి జాబితాలో ఉద్యోగాలు ఇచ్చినట్లే ఇచ్చి, తొలగించిన 956మంది బాధితులకు వెంటనే న్యాయం చేయాలని డీఎస్సీ - 2012 మొదటి సెలక్టెడ్ టీచర్ల జాబితా సాధన సమితి కన్వీనర్ రామాంజనేయులు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాధన సమితి ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 28వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రామాంజనేయులుగౌడ్ మాట్లాడారు. ఈ దీక్షలో నాగమణి, స్రవంతి, రజియ, రెహమాన్, నాగరాజు, రేవంత్,, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

టూరిజం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మ్యాన్‌పవర్, డైలీవేజ్ ఉద్యోగులను డైరెక్ట్ కాంట్రాక్ట్ పద్ధతిలో మారుస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టూరిజం ఉద్యోగులు ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 24వ రోజుకు చేరుకున్నారు.

ఈ సందర్భంగా రాంచంద్రం, నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ టూరిజం ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో రాములు, కృష్ణారెడ్డి, ఆనంద్, దర్శన్, మురళి, హాజి, అశ్వాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోనాల్డ్ రోస్ జయంతి ఉత్సవాలు

నల్లకుంట: సర్ రోనాల్డ్ రోస్ 157వ జయంతి ఉత్సవాలు సోమవారం నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. మలేరియా వ్యాధి నిర్మూలన కోసం పరిశోధనలు చేసి సూక్ష్మజీవిని కనుగొన్న సర్ రోనాల్డ్ రోస్ కృషి అనిర్వచనీయమని ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.శంకర్ అన్నారు. మలేరియా వ్యాధికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది రోగులకు ఫీవర్ ఆసుపత్రి విశేష సేవలందిస్తుందని అన్నారు.

సర్ రోనాల్డ్ రోస్ పేరిట ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ఆయన సేవలను ఎంతగానో ఉపయోగించుకుంటుందని అన్నారు. ముందుగా రోస్ విగ్రహానికి డా.పి. శంకర్ పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారాం, చిత్రలేఖ, మీరాబాయి, ఉపేందర్‌రెడ్డి, హెచ్ నర్స్ శ్యామల, నర్సింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా విద్యానగర్: చంద్రమౌళి

రాంనగర్ : విద్యానగర్ డివిజన్‌ను నగరంలోనే ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని విద్యానగర్ డివిజన్ కార్పొరేటర్ అడప చంద్రమౌళి అన్నారు. సోమవారం డివిజన్‌లోని డీడీకాలనీ, సోమసుందర్‌నగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి అక్కడ నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీడీ కాలనీ నుంచి సోమసుందర్ నగర్ వరకు డ్రైనేజీ పైపులైన్‌ను రూ.75లక్షలతో వేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కోరినట్లు తెలిపారు.

నర్సింహబస్తీ, టీఆర్‌టీ కాలనీలో రిటనింగ్ వాల్ వేయాలని, ఎన్‌సీసీ చౌరస్తా వద్ద ఐ ల్యాండ్‌ను వెడల్పు చేపట్టాలని కమిషనర్‌ను కోరినట్లు ఆయన అన్నారు. పలు బస్తీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. మంచినీటి రాక ప్రజలు అల్లాడుతున్నారని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. డివిజన్‌లో రోడ్లు సరిగా లేవని, వీధిదీపాలు కొరత, డ్రైనేజీ పైపులైన్, ఎక్కడపడితే అక్కడ మట్టి కుప్పలున్నాయని అన్నారు.

వీటి పరిష్కారానికి త్వరలో చర్యలు చేపడుతానని ఆయన తెలిపారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని అడప హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.ఆర్.చందర్; యూసుప్, సురేష్, హసీం, యాదగిరి, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై కళాజాత ప్రదర్శనలు

నల్లకుంట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్‌పై దళిత గిరిజన ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రభుత్వం సహకారంతో ఎన్.జనార్దన్ నేతృత్వంలో కళాజాత ప్రదర్శన నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా సోమవారం ఉదయం తిలక్‌నగర్‌లో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై దేశంలోనే ప్రప్రథమంగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడంతో కళాకారులు నాటకాలు, పాటలతో ప్రజలపై అవగాహన కల్పించారు.ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు నియోజకవర్గంలోని కాంగార్ నగర్, రాజామహల్లా, గాంధీనగర్, సత్యానగర్, విక్రమ్‌నగర్, వీరన్నగుట్ట, శాస్త్రీనగర్, భాగ్యనగర్, నర్సింహబస్తీ, తిలక్‌నగర్, కృష్ణానగర్, సంజయ్‌గాంధీనగర్, శివానంద్‌నగర్, మల్లన్నగుడి తదితర ప్రాంతాల్లో కళాజాత ప్రదర్శనలను నిర్వహించి దళిత గిరిజనులకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లాలు, మల్లేష్, శివలక్ష్మి, జ్యోతి, దేవి, ప్రవీణ్, సాయి, నాగేంద్ర బాబు, నర్సింహ, వంశీకృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాలు రాక ముందే ఇంటర్ తరగతులు..

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్లాస్‌ల బహిష్కరణ

నల్లకుంట: పదో తరగతి పరిక్షా ఫలితాలు వెలువడక ముందే నల్లకుంటలోని నారాయణ విద్యా సంస్థలో ఇంటర్ తరగతులను నిర్వహించడం పట్ల ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నల్లకుంట లోని ఎన్‌బీహెచ్ సమీపంలోని నారాయణ కళాశాలలో ఇంటర్ తరగతులను నిర్వహించడాన్ని ఏబీవీపీ కార్యకర్తలతో కలిసి ఆయన ప్రిన్సిపాల్‌ను నిలదీసి తరగతులను బహిష్కరించారు.

ఈ సందర్భంగా నారాయణ కళాశాల ముందు ధర్నా నిర్వహించి ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలు వెలువడకముందే నారాయణ విద్యా సంస్థలు ఇంటర్ తరగతులు ని ర్వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంటర్‌బోర్డు నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేసవి కాలంలో పదో తరగతి పరీక్షా ఫలితాలు వెలువడకముందే ఇంటర్ తరగతులను ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ఈ విషయమై ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులను ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రేం, శ్రీకాంత్, నరేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రిలో నైటింగేల్ జన్మదిన వేడుకలు

అడ్డగుట్ట: గాంధీ ఆస్పత్రిలో నైటింగేల్ 193వ జన్మదినోత్సవాలు సోమవారం వైభవంగా జరుపుకొన్నారు.

ముఖ్యఅతిథిగా ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆర్‌ఎంవో 2 డాక్టర్ బబిత, నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాన్సీ మంజువాణి, కార్యదర్శి సుమతా దేవి, కోశాధికారి ఇందిరాదేవి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రమీల పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మార్కెట్‌లో 'చిల్లర' కొరత

శాతం కమిషన్ తీసుకుని నాణేలు ఇస్తున్నారని వారు వాపోతున్నారు.

బౌద్ధనగర్: మార్కెట్‌లో చిల్లర నాణేల కొరత ఏర్పడుతుండటంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిల్లర నాణేలు కనుమరుగవుతున్నాయని, చిల్లర లేకపోవటంతో వ్యాపారం దెబ్బతింటోందని వ్యాపారులు వాపోతున్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రతీ సంవత్సరం రూపాయి, రెండు, ఐదు, పది రూపాయిల నాణేలను మార్కెట్‌లోకి విడుదల చేస్తుంది. మార్కెట్‌లోకి వచ్చిన నాణేలు కొన్ని రోజులకే కనుమరుగవుతున్నాయి. ప్రస్తుతం యాభై శాతం చిల్లర నాణెలు వాడుకలో ఉండగా.. మిగతా యాభై శాతం నాణేలు ఇళ్లలోని చిన్న పిల్లలు దాచుకున్న డబ్బాలలో బ్లాక్ ఆయి ఉన్నాయని ఒక అధికారి తెలిపారు. చిల్లర నాణేలు బ్లాక్ కాకుండా మార్కెట్‌లో రొటిన్ ఆయ్యేలా చూడాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు. చిల్లర కొరత ఉండటంతో దళారులు ఎక్కువ